క్లుప్తంగా

వర్రె వెంకటేశ్వర్లుకు సన్మానం


వర్రె వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న నాయకులు

మోత్కూరు : తెలంగాణ రాష్ట్ర పోలీస్ కంప్లెయింట్ అథారిటీ సభ్యుడిగా నియామకమైన వర్రె వెంకటేశ్వర్లును బుధవారం టీపీసీసీ రాష్ట్ర నాయకుడు చేడె మహేందర్, యువజన కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు చేడె అంబేద్కర్‌లు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. వారి వెంట ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకులు తీగల శ్యామ్, తెలంగాణ గ్రంథాలయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోమటి మత్స్యగిరి, కందుల విక్రాంత్, దొంతోజు అశోక్, మోతె నవీన్‌రెడ్డి, ఆరాని శేఖర్, కోమటి జనార్దన్, అజయ్, సందీప్, రాజు పాల్గొన్నారు.

మార్కెట్ చైర్మన్‌కు..

చౌటుప్పల్ : పట్టణంలోని 19వ వార్డు ఇన్‌చార్జ్ వర్కాల రాముగౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్యతో పాటు వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వర్కాల రాముగౌడ్, మొగుదాల రమేష్, పబ్బు సత్యం , వీరమళ్ల శ్రీను, బాతరాజు రమేష్, రాజేష్, మలిగె బసవయ్య, మలిగె శ్రీను పాల్గొన్నారు.

పాఠశాలకు టీవీ బహూకరణ


పాఠశాలకు టీవీ బహూకరిస్తున్న రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు

రాజాపేట : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు కొంజేటి కరుణకుమారి బుధవారం పాఠశాలకు టీవీ బహూకరించారు. కార్యక్రమంలో ఎంఈఓ చందా రమేష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల భాస్కర్, ఉపాధ్యాయులు శ్రీమతి, రామలింగ చారి, ధనలక్ష్మి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ నాగార్జున పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఐనాల చైతన్య రెడ్డి

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మల్లాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు భూషోల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఐనాల చైతన్య రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుచ్చుల జహంగీర్, ఎర్ర అయిలయ్య, శిఖ అరవింద్, లోహిత తిరుపతి, మధు, శ్రీనివాస్, కిష్టయ్య పాల్గొన్నారు.

మోత్కూరు విద్యార్థినికి ప్రథమ బహుమతి

మోత్కూరు : మొయినాబాద్ జేబీఆర్ కాలేజ్ ఆఫ్ ఆర్కిటెక్చర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న మోత్కూరుకు చెందిన బొడ్డుపల్లి సిరిలాస్య ఆలయాలు, సంప్రదాయాల విభాగంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమ బహుమతి సాధించింది. వరల్డ్ హెరిటేజ్ డే సందర్భంగా బుధవారం హైదరా బాద్ లోని శ్రీవెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. సూర్య కిరణాలు, నెలల ప్రకారం రాశుల మీద ప్రసరించే శ్రీ విద్యాశంకరాలయాన్ని సిరిలాస్య రూపొందించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకుంది.

దెబ్బతిన్న పంటల పరిశీలన

రామన్నపేట: మండలంలోని నీర్నెముల గ్రామంలో వడగండ్ల వానకు దెబ్బతిన్న వరిచేలను ఏడీఏ బి.వెంకటేశ్వర్లు బుధవారం పరిశీలించారు. స్థా సుమారు 250 ఎకరాలలో వరిచేలు దెబ్బతిన్నట్లు గుర్తించారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి ఎజాజ్ అలీఖాన్, విస్తరణాధికారులు కిరణ్, వెంకన్న, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కొనసాగిన పాదయాత్ర


పాదయాత్రలో పాల్గొన్న నాయకులు

వలిగొండ : ఈ నెల 27న బీఆర్‌ఎస్ రజతోత్సవ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కోరుతూ బీఆర్‌ఎస్ యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర కొనసాగింది. బుధవారం మండల కేంద్రంలో ప్రారంభమైన పాదయాత్ర భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లికి చేరుకుంది. కార్యక్రమంలో తుమ్మల వెంకట్ రెడ్డి, వల్లమాల కృష్ణ, నవీన్ గౌడ్, ఎండి అఫ్రోజ్, ఎండి సలీం, పోలేపాక సత్యనారాయణ పాల్గొన్నారు.

పూల దారి





భువనగిరిటౌన్ : హైదరాబాద్ – వరంగల్ జాతీయ రహదారి ఇరువైపులా, మధ్యలో నాటిన గ్రీనరీ, పూల మొక్కలు ఏపుగా పెరిగి పూలతో కనువిందు చేస్తున్నాయి. ప్రయాణికులు, పాదచారులకు ఆహ్లాదం పంచుతున్నాయి.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

భూదాన్‌పోచంపల్లి : కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని దంతూర్ గ్రామంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నోముల గణేశ్, కిసాన్‌మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, ఓబీసీ మోర్చ జిల్లా అధికార ప్రతినిధి పల్లెకాడి బస్వయ్య, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు కొత్త నవీన్, నాయకులు మేకల రవీందర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు మాకోలు లింగస్వామి, ప్రధానకార్యదర్శి గంగదారి శంకర్, ఉపాధ్యక్షుడు మల్లేశ్, సత్యనారా యణ, గంగదారి నవీన్, సాయికిరణ్ పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి : దంతూర్‌లో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

చౌటుప్పల్ : హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ సీనియర్ నాయకుడు ముత్యాల భూపాల్‌రెడ్డి, మున్సిపల్ మాజీ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణ కేంద్రంలోని 09, 10వ వార్డులలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓట్ల కోసం అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక హామీలను విస్మరించారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన, నాయకులు తడక సురేఖ, వనం ధనుంజయ్య, గోశిక పురుషోత్తం, గోశిక నీరజ, గోశిక ధనుంజయ్య, గోశిక భావనాఋషి, పందుల స్వామి, గోశిక నరహరి, గంజి నాగరాజు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

బీబీనగర్: రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి, చిన్నరావులపల్లి గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల భూముల సమస్యల పరిష్కారం కోసం భూ భారతిని తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐ వెంకటరెడ్డి, ఏఓ పద్మ, స్పెషల్ ఆఫీసర్ ఉష, వెలుగు ఏపీఎం శ్రీనివాస్, పింగళ్‌రెడ్డి, సత్తిరెడ్డి, బాలకృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం

సంస్థాన్ నారాయణపురం: రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తామని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జంగారెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సురేష్‌నాయక్, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు బొడ్డుపెల్లి గాలయ్య, ముత్యాల అంజయ్య, బానోత్ కిషన్‌నాయక్, పారిజాత శంకర్, ఏపూరి సతీష్, ఉప్పల లింగస్వామి, అక్బర్ అలీ సీఈఓ శేఖర్, సిబ్బంది శంకర్, వెంకటేశం, భిక్షం ఉన్నారు.

భువనగిరి : మండలంలోని హన్మాపురం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ దయ్యాల నర్సింహ, మానిటరింగ్ ఆఫీసర్ ఫరీద్ అహ్మద్, సీఈఓ చారి, వ్యవసాయ అధికారి మాధురి, పంచాయతీ కార్యదర్శి శివారెడ్డి పాల్గొన్నారు. అలాగే మండలంలోని చందుపట్ల పీఏసీఎస్ పరిధిలోని చందుపట్ల, వీరవెల్లి, బండసోమారం, ఎర్రంబెల్లి, రామచంద్రపురం, గౌస్‌నగర్, ముస్యాలపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ మండడి లక్ష్మీనర్సింహా రెడ్డి ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో సభ్యులు మధుసూదన్‌రెడ్డి, స్వామి, మహేందర్, బాలమ్మ, వెంకటేశ్వర్లు, శంకరయ్య, సీఈఓ నల్లమాస రాములు, చిన్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


బీబీనగర్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

యాదగిరిగుట్ట రూరల్: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఐనాల చైతన్య రెడ్డి, యాదగిరిగుట్ట పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి అన్నారు. మండలంలోని మల్లాపురం, మైలార్‌గూడెం గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కర్రె వీరయ్య, కవిడె మహేందర్, సీఈవో ఆంజనేయులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

చౌటుప్పల్ రూరల్: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఎస్.లింగోటం,మందోళ్ల గూడెం, నేలపట్ల గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం వారు ప్రారంభించారు. దళారులను నమ్మి మోసపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, మండల వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజు,వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, డైరెక్టర్లు బోరెం నర్సిరెడ్డి, పబ్బతి వెంకటయ్య, పబ్బు శ్రీకాంత్, సప్పిడి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దు

వలిగొండ : రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా నాయక్ అన్నారు. మండలంలోని సంగెం, వర్కట్ పల్లి, గోకారం, జాలుకాలువ, బూర్గగడ్డ(గోల్నేపల్లి) నెమలికాలువ, లోతుకుంట, నర్సాయిగూడం, లింగారాజుపల్లి, అక్కంపల్లి, నాతాళ్లగూడం, మాందాపురం, రేడ్లరేపాక గ్రామాలల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాశం సత్తి రెడ్డి, నూతి రమేష్ , సంజీవరెడ్డి, తుర్కపెల్లి సురేందర్, నోముల మల్లేశం, గుండు దానయ్య, మద్దెల సందీప్, ఉలిపె మల్లేశం ,కుసంగి రాములు , ఝాని, సాలమ్మ , స్వరూప, తిరుపతమ్మ,వసంత,రోజా, రేణుకా, రాణి,లలిత, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.


సంస్థాన్ నారాయణపురం : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

మోటకొండూర్: మండలంలోని ఇక్కుర్తి, దిలావర్‌పూర్, కాటేపల్లి, కొండాపూర్, కదిరేనిగూడెం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆలేరు మార్కెట్‌కమిటీ చైర్మన్ చైతన్యరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మాదార్‌గౌడ్, ఎంపీడీఓ ఇందిర, ఏపీఎం సత్యనారాయణ, ఆర్ఐ రామారావు, కవిత, మల్లేష్, సంతోష్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూరు(ఎం): ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి అన్నారు. మండలంలోని పల్లెపహాడ్‌లో గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎగ్గిరి యాదగిరి,మాజీ సర్పంచ్ సుబ్బూరు వెంకటేశ్వర్లు, నాయకులు ఎండీ యూసూఫ్, బత్తిని ఉప్పలయ్య, పురుగుల లింగయ్య తదితరులు పాలన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

భువనగిరి: మండలంలోని నమాత్‌పల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో బుధవారం పోషణ పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ ఉమా, ఎహెచ్ఎం రాములు, ఆశాకార్యకర్త మల్లేశ్వరీ,అంగన్‌వాడీ టీచర్ సత్యలక్ష్మి,పద్మ, ఆయాలు అశ్విని, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఐసీడీఎస్ సీడీపీఓ జోత్స్న అన్నారు. మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషణ పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్‌వైజర్ జ్యోతి, పల్లె దాక్టర్లు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

అడ్డగూడూరు : గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మధురమ్మ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సత్తమ్మ, యాదలక్ష్మి , ప్రాథమిక పాఠశాల హెచ్ఎం యాకస్వామి, ఏఎన్ఎం రమ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని వర్కట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జ్యోతి అన్నారు. బుధవారం స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వర్కట్‌పల్లి సెక్టార్ పరిధిలోని నాగారం గ్రామంలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పారిజాత, ఆరోగ్య సిబ్బంది సుకన్య, పంచాయతీ కార్యదర్శి అశ్విని, శిరీష పాల్గొన్నారు.


మోత్కూరు : మాట్లాడుతున్న సీడీపీఓ జోత్స్న

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షోత్సవాలు

గుండాల : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం పోషణ పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ షమీమ్‌భేగం, హెల్త్ సూపర్‌వైజర్ కరుణ, అంగన్‌వాడీ టీచర్లు సునీత, లక్ష్మి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని రాఘవాపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త షాహేదాబేగం, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు కల్పించాలి

రామన్నపేట : యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డీవైఎఫ్ఐ అధ్యక్షుడు పల్లె మధుకృష్ణ, జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. గంజాయి, ఆన్‌లైన్ బెట్టింగ్ అనర్థాలపై యువతను చైతన్య పరిచేందుకు డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్‌యాత్ర బుధవారం మండలంలోని పలు గ్రామాలల్లో కొనసాగింది. ఈ కార్యక్రమంలో నాయకులు వనం ఉపేందర్, ఆవనగంటి నాగేష్, కర్రె సంతోష్‌కుమార్, కవిడె సురేష్, దుబ్బాక జగన్, శానగొండ రాము, ఎండీ సోహెల్, బండారు శ్రవన్, జోకు మహేష్, మెట్టు శ్రవన్, కన్నెబోయిన రాజలింగం, తాటిపాముల మహేష్, గిరి, బండ్ల పవన్‌కల్యాణ్, తాటిపాముల నవీన్, కన్నెబోయిన రాజు, చిన్న నవీన్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గడ్డం వెంకటేష్

అగ్ని ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


యాదగిరిగుట్ట : అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక కేంద్రం అధికారులు

యాదగిరిగుట్ట: అగ్ని ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫైర్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ అబ్దుల్ హమీద్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా యాదగిరిగుట్ట పట్టణంలోని పలు వార్డుల్లో బుధవారం అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ మధుసూదన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని వెంకటేశ్వర కాలనీలో బుధవారం ఫైర్ స్టేషన్ ఎస్ఐ భీముడు ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. గ్యాస్ లీకేజీ జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: రామన్నపేట అగ్నిమాపకశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పట్టణంలోని పద్మశాలి కాలనీలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వనం హర్షిణీచంద్రశేఖర్, ఫైర్‌మెన్ నర్సయ్య, మీర్జా షఫీబేగ్, రవి, ఎం.పాండు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.


మోత్కూరు : అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తున్న ఫైర్ ఎస్ఐ


రామన్నపేట : మంటలార్పడంపై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

రాజ్యాంగ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత


ర్యాలీలో పాల్గొన్న నాయకులు

మోత్కూరు: రాజ్యాంగ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ మండల కో ఆర్డినేటర్ సుంకిశాల అనిల్ అన్నారు. బుధవారం మండలంలోని సదర్శాపూర్ గ్రామంలో భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, పల్లెర్ల భాస్కర్, బందెల రవి, పాలోజు శంకరాచారి, తీగల చంద్రయ్య, పరమేష్, గొట్టె మధు, తీగల యాదయ్య, చిన్న భిక్షం, బుచ్చినర్సు, రామచంద్రు, సోమయ్య, ఎల్లయ్య, భిక్షమయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

బొమ్మలరామారం : గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని మండల నోడల్ అధికారి జ్యోతి కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల అధికారులతో బుధవారం సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం అర్హులను ఎంపిక చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, ఎంపీఓ శ్రీ మాలిని, సూపరింటెండెంట్ గడ్డం జ్ఞానప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలి

ఆత్మకూరు(ఎం): ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఎంపీడీఓ జె. రాములు నాయక్ అన్నా రు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో మాట్లాడారు. ఇ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, సూపరింటెండెంట్ ఎ. లోకేశ్వర్‌రెడ్డి, ఎంపీఓ పద్మావతి పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

రామన్నపేట : వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాల రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నీర్నెముల గ్రామంలో వడగండ్ల వాన, ఈదురు గాలులతో దెబ్బతిన్న వరిచేలను రైతుసంఘం, సీపీఎం నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య, మండలకార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మాజీ వైస్ఎంపీపీ ఉపేందర్, బోయిని ఆనంద్, బండ జగన్‌మోహన్‌రెడ్డి, కడారి వెంకన్న, బోయిని రామచంద్రం, అంతయ్య, మాధవి, అశోక్, అంజయ్య, ఉపేందర్, మల్లేష్, యాదయ్య, నర్సింహ, లక్ష్మీనారాయణ, గణేష్, సత్తయ్య, యాదయ్య, మురళీ, ఎల్లయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.


వడగండ్ల వానకు దెబ్బతిన్న వరి పంటను పరిశీలిస్తున్న రైతుసంఘం నాయకులు

సంక్షిప్త సమాచారం

మహనీయుల ఆశయసాధనకు కృషిచేయాలి

భువనగిరిటౌన్ : మహనీయుల ఆశయసాధనకు కృషిచేయాలని దళిత బహుజన నాయకులు పిలుపునిచ్చారు. మహనీయుల జయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని షాదీఖానలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆవేజ్ చిస్తీ, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, భట్టు రామచంద్రయ్య, ఈరపాక నర్సింహ, రాములు, బండారు రవివర్ధన్ బర్రె సుదర్శన్, ఇటుకల దేవేందర్, శ్రీనివాస్, శివలింగం, లాయక్ అహ్మద్, శంకర్, మజార్, నర్సింహ, బట్టుపల్లి అనురాధ పాల్గొన్నారు.

ఎంపీఓకు వినతి

వలిగొండ : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ మండల కమిటీలో ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీఓ కేదారీశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో దేశపాక వెంకటేష్, కల్యూకర్ కిష్టయ్య, పద్మ, గణేష్, పరశురాం కుమారస్వామి, లింగయ్య పాల్గొన్నారు.

స్లాట్ బుకింగ్ విధానాన్ని రద్దు చేయాలి

యాదగిరిగుట్ట: రాష్ట్ర ప్రభుత్వం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశ పెట్టే ఆలోచనను విరమించుకోవాలని కోరుతూ పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట బుధవారం డాక్యుమెంట్ రైటరర్లు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, శ్రీనివాస్, ఉదయ్ కుమార్, వీరస్వామి, నాగరాజు, గౌటి భరత్ కుమార్, నరహరి, నరేష్, రామాచారి పాల్గొన్నారు.

మాంటిస్సోరీ స్కూల్‌పై చర్య తీసుకోవాలి

భువనగిరి: విద్యను వ్యాపార కేంద్రంగా మారుస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న మాంటిస్సోరీ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం ఆ పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ ఉమ్మడి నల్లగొండ విభాగ్ కన్వీనర్ సుర్వి మణికంఠగౌడ్ మాట్లాడారు. ఫీజు చెల్లిస్తేనే పరీక్షలు రాయిస్తామని విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూపల్లి దీపిక, సాయికుమార్, నితిన్, అభి నీలకంఠ, మదు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో బుధవారం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కలెక్టర్ హనుమంతరావులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యంబ నర్సింహులు, పోతంశెట్టి కరుణాకర్, భువనగిరి మల్లేశం, శ్రీనివాస్, సోమయ్య, హరిబాబు, మల్లేశం, ఆనంద్, నవీన్, జమాల్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన

వలిగొండ : మండలంలోని వెల్వర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని రైతు సంఘం మండల కార్యదర్శి కందడి సత్తిరెడ్డి అన్నారు. బుధవారం రైతు సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఐకేపీ అధికారుల నిర్లక్ష్యంతోనే కొనుగోలు కేంద్రం ప్రారంభం కావడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో కలుకూరి ముత్యాలు, మధుసూదన్ రెడ్డి, లక్ష్మయ్య, బొడిగె నరసింహ, నరసింహ, వేముల మణికాంత్, బాలకృష్ణ, గంగాధర్, చంద్రయ్య పాల్గొన్నారు.

ఆదివాసీల హక్కులను కాపాడుకుందాం

మోత్కూరు : ఆదివాసీల హక్కులను కాపాడుకుందామని ఆదివాసీల వేదిక కన్వీనర్స్ సి.హెచ్.గురువయ్య, రుద్రాక్షిదుర్గయ్య, ఎల్.భద్ర య్య, పంగ రవి అన్నారు. బుధవారం మో త్కూరులో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 19న నిర్వహించనున్న ఉమ్మడి జిల్లా సదస్సును జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో పలు వురు నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

తుర్కపల్లి : వరంగల్‌లో ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్‌ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ బహిరంగ సభ సన్నాహక సమావేశాన్ని బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కల్లూరిరాంచంద్రారెడ్డి, నరేందర్‌రెడ్డి, రవీందర్ గౌడ్, ఆంజనేయులు, రవీందర్ నాయక్, పరమేష్ యాదవ్, ఉప్పలయ్య, శ్రీకాంత్, రాజయ్య, కరుణాకార్ రెడ్డి, బద్దు నాయక్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): వరంగల్‌లో ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ పంజాల వెంకటేశం, యాస ఇంద్రారెడ్డి, కోరె భిక్షపతి, పల్లెర్ల సత్యనారాయణ, యాస రంగారెడ్డి, ఎలిమినేటి ఎలందర్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్‌ఎస్ రజతోత్సవ మహా సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి కోరారు. బీఆర్‌ఎస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కసావు శ్రీనివాస్‌గౌడ్, వెంకటయ్యగౌడ్, గుండ్లపల్లి వెంకటేష్ గౌడ్, శిఖ శ్రీనివాస్‌గౌడ్, కవిడే మహేందర్ తదితరులున్నారు.

మోటకొండూర్: ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో జివిలికపల్లి వెంకటేష్, నల్ల జహంగీర్, బొలగాని లక్ష్మీనారాయణ, బిక్షపతి, చంద్రం, బొట్ల ప్రకాంత్, నరేష్, రాజు, ఐలయ్య పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

ముందస్తు బడిబాట

గుండాల: మండల కేంద్రంతో పాటు పాచిల్ల గ్రామాల్లో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ, ఉపాధ్యాయులు, బాలరాజు, రవి, గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.